


# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం, 17 డిసెంబర్ 2023 | 8 పేజీలు


## ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్




2 లో

## జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.ఎంపీ



**ఆదిలాబాద్ డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్,**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో భారత్ సంకల్ప వికాసిత్ యాత్ర కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిల్లాలో విస్తృత అవగాహన కల్పించి అమలు పరచాలని అన్నారు. జిల్లా లో 6 ప్రచార వాహనాలతో సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13.5 కోట్లకు పైగా నీటి కుళాయి కనెక్షన్లు, 11 కోట్ల మందికి పైగా రైతులకు 2.6 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 4 కోట్ల పక్క ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్విస్తున్నామని, అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ను ఆవిష్కరించి, ప్రచార యాత్రను ఎంపీ, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి హుస్సేన్ తో కలిసి జిల్లాలో ఈనెల 16 నుండి జనవరి 26, 2024 వరకు నిర్వహించనున్న భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్, అన్న యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జీవనజ్యోతి భీమా యోజన వంటి పథకాలపై గ్రామాలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా భారత్ వికసిత్ సంకల్పయాత్ర ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని, ప్రతి గ్రామానికి ప్రచార రథం వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, ఐ కె పి సభ్యులు త ది త రు లు పాల్గొన్నారు.

## వైద్యునిగా ఉంటూ సమాజ సేవకు పాటుపడుతున్న డాక్టర్ రాజన్న

**కుబీర్ ,16 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండలంలోని పల్సి గ్రామానికి చెందిన డాక్టర్ రాజన్న వృత్తిరీత్యా వైద్య సేవలు కొనసాగిస్తూనే సమాజ సేవలో భాగస్వామి అవుతున్నాడు.పల్సి గ్రామంలోని కాశీ విశ్వనాథ్ ఆలయం యొక్క మౌలిక వసతుల రూపకల్పనలో మరియు మందిర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నాడు.అంతేకాకుండా ప్రతి ఏకాదశి సోమవారం ఆలయంలో పూజలు అభిషేకం,అర్చన మరియు జాగారం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్నారు.అలాగే పల్సి గ్రామంలో నిర్వహించే పల్స్ పోలియో ,కంటి వెలుగు వంటి ఆరోగ్య కార్యక్రమాల్లో వైద్య సిబ్బందికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు.గతంలో కుబీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాల్లో రైతులకు అండగా నిలిచారు.

# ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

★ జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్:**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024 ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల, చెన్నూర్ రాజస్వ మండల అధికారులు రాములు, సిడాం దత్తు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్.-2024 వరకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని, ఈ క్రమంలో ప్రీ-రివిజన్ యాక్టివిటీ ఈ నెల 20 నుండి జనవరి 5, 2024 వరకు, రివిజన్ యాక్టివిటీ జనవరి 6 నుండి 8వ తేదీగా విభజించడం జరిగిందని తెలిపారు. ప్రీ-రివిజన్ యాక్టివిటీస్లో భాగంగా ఈ నెల 20 నుండి జనవరి 5వ తేదీ వరకు పోలింగ్ కేంద్రాల పున: వ్యవస్థీకరణ, ఎలక్టోరల్ రోల్ వ్యత్యాసాల తొలగింపు, ఫోటో ఓటరు జాబితాలో ఓటర్ల ఫోటోలు స్పష్టంగా కనబడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సెక్షన్స్/పార్ట్స్ పున:నిర్మాణం, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల ఖరారుతో పాటు అనుమతులు పొందుట, 1 నుండి 8 ఫారములు, ముసాయిదా జాబితా తయారుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రివిజన్ యాక్టివిటీస్లో భాగంగా జనవరి 6వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ, 6 నుండి 22వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరించడం జరిగిందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 2, 2024న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయడం జరుగుతుందని, జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలను జీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలి-జీఎం ఏ.మనోహర్



**మందమర్రి టౌన్, డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని జీఎం ఏ.మనోహర్ అన్నారు. శనివారం మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో 3వ ఉమ్మడి ఆదిలాబాద్ హ్యాండ్ బాల్ స్కూల్ లీగ్ 2023 అండర్ 17 పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, పర్సనల్ మేనేజర్ ఎస్



శ్యాంసుందర్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని, అంతే కాకుండా శరీరాన్ని దృఢంగా ఉంచడానికి సహాయపడుతాయని అన్నారు. ఈ పోటీలలో క్రీడాకారులైన బాలికలు 15 టీములు, బాలురు 10 టీములు మొత్తంగా 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, హ్యాండ్ బాల్ స్టేట్ ప్రెసిడెంట్ గోన శ్యాంసుందర్ రావు, అసోసియేషన్ సెక్రెటరీ కనపర్తి రమేష్, సంజయ్ కుమార్, అసోసియేషన్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాను రద్దు చేయాలి-సీపీఐ(ఎం. ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే. రాజు డిమాండ్

**బైంసా,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్:**

బైంసా మండలం హంపోలి గ్రామంలో సర్వే నెంబర్ 16/ఆ లో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల భూమిలో అక్రమ పట్టా రద్దు చేయాలని సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే.రాజు డిమాండ్ చేశారు.శనివారం బైంసాలో ఆయన మాట్లాడుతూ 1983 లో సర్వే నెంబర్ 16/ఆ లోని భూమిని ప్రభుత్వం కొని హంపోలి గ్రామ నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించిందని,ఈ అసంపూర్ణ ఇండ్లు అలాగే ఉండగా ధరణి పోర్టల్ ఆసరా చేసుకొని జాదవ్ సాయినాథ్ అనే వ్యక్తి అక్రమ పట్టా చేసుకొని ఇండ్లను కూల్చేయడం జరిగింది.అనేక సంవత్సరాలుగా హంపోలి గ్రామ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని,ఈ అక్రమ పట్టా చేసిన రెవెన్యూ సిబ్బంది పై తగు చర్య తీసుకోవాలని అలాగే ఇప్పటికైనా అక్రమ పట్టాను రద్దుచేసి పేదలకు స్వాధీనం



చేయకపోతే న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పేదలతో భూమిలో భూ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు దీనాజి, విఠల్, సురేష్, సాయన్న, అమెడికర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకానికి వెంటనే రద్దు చేయాలి

**ఆదిలాబాద్ డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్,**

మహాలక్ష్మి పథకానికి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో సహారా జీప్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన దారి పై నిరసన ర్యాలీ,రాస్తా రోకో చేపట్టారు.అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన



కార్యదర్శులు అబ్దుల్ పాషా,చహకటి కృష్ణ లు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మహా లక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలలో ప్రయాణికులు, ఎవ్వరు కూడా ఎక్కడం లేదని వాపోయారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మేము మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని..కాబట్టి మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేసి..మా కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు.చరణ్ వాగ్మారే,కోశాధికారి ఫేయాజ్,అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమ్యూనిటీ ఇంకుడు గుంతను పరిశీలించిన డిఆర్డీఓ పిడీ విజయలక్ష్మి

**తానూర్ ,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్:**

తానూర్ మండలంలోని ఝరి బి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో సిఆర్డి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఇంకుడు గుంతను నిర్మల్ జిల్లా డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి పరిశీలించారు.అనంతరం ఇంకుడు గుంతలో సత్యనారాయణ మొక్కలు పెట్టడం జరిగింది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూరిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఝరి బి గ్రామంలో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్,సోలార్ లైట్, చెక్ డాం రైతులకు రైన్ పైప్, వివిధ కార్యక్రమాలకు రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో సి ఆర్డి సంస్థ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని అన్నారు. ఉపాది హామి పథకంలో భాగంగా ఝరి బి గ్రామంలో రైతులకు కల్లాలు నిర్మించడాన్ని ఆమె అభినందించారు.అంతేకాకుండా ఝరి బి గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్గా ఎంచుకొని రిలయన్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రామ కాశీనాథ్,ఎపిఎం గంగాధర్,గ్రామ కార్యదర్శి జాదవ్ విక్రమ్, ఉప సర్పంచ్ చాంద్ పాషా,కో ఆప్షన్ మెంబర్ సగ్గం దిగంబర్,మాజీ సర్పంచ్ బాబన్న,గుర్లా దిగంబర్, ఆసమ్ మాధవ్ గైక్వాడ్ సాయినాథ్ గ్రామంలోని మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

**వాంకిడి,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ ముండే విమలబాయి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. ఖమానలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వల్ల నీరంతా వృద్ధగా రోడ్డు పై ప్రవాహీ స్తోంది. దీంతో తరుచూ మంచినీటి సరఫరా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొవాల్సి వస్తుందని. పైప్ లైన్ మరమ్మతులు చేస్తారా.లేదా అని ఏఈని ఖమాన ఎంపీటీసీ ప్రవీన్ కుమార్ నిలదీశారు. మరమ్మతులు చేయాలని పక్షంలో గ్రామానికి నీటి సరఫరా నిలిపి వేయాలని చెప్పారు. నార్లపూర్ చెరువు కాలువ పనులు ఓ రైతు పంట పొలాం అసంపూర్తిగా వదిలేయడం వల్ల చెరువులోని నీరంతా పంటపొలం చేరి. రెండు సంవత్సరాలు ఆ భూమి పంటలు సాగు చేయకుండా ఉందని. ఆ రైతును ఎవరు ఆదుకుంటారని ఇరిగేషన్ ఏఈ పై వాంకిడి సర్పంచ్ బండే తుకారాం అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు పనుల ట్రేడర్ చేపట్టి ఆరు నెలలు కావస్తున్నా కాంట్రాక్టు రోడ్డు పనులు మాత్రం చేపట్టడం లేదని.. అడిగితే రేపు.మాపు అంటూ కాంట్రాక్టు




కాలయాపన చేస్తున్నారని. రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయించాలని పంచాయతీ రాజ్ ఏఈని ఖమాన ఎంపీటీసీ ప్రవీన్ కుమార్ కోరారు. మిగతా శాఖల్లో మంజూరు .అమలవుతున్న పథకం పై ఆయా శాఖల అధికారులు సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏఎంసీ ఛైర్మన్ పెంటు. వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్. ఎంపీడీవో శివ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని,తిరిగి వీధుల్లోకి తీసుకోవాలి

## మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందజేత

**ఆదిలాబాద్ డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్.**

అటవీశాఖలో అవుట్ సోర్సింగ్ సిబ్బందిని,తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని కోరుతూ,హైదరాబాద్ లో అటవీశాఖ మంత్రి కొండ సురేఖకు కలుసుకొని, శనివారం వినతిపత్రాన్ని అందశారు.తమ గోడును వినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకారణంగా విధుల్లో నుంచి తొలగించినందుకు మిమ్మల్ని మళ్లీ ఉద్యోగాల్లో చేర్పించేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తో చర్చించి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామి ఇచ్చారన్నారు. ఈ విషయంపై ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ మమ్మల్ని తీసేసి ఇప్పటికీ మూడు సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు ఏ మంత్రుల నుంచి బాగా స్పందన రాలేదని,ఇప్పటి మంత్రులు మాత్రం ఎంతో బాగా రెస్పాండ్ అయి మా బాధల్ని అర్థం చేసుకున్నారని అన్నారు. మా ఉద్యోగాలు మాకు వచ్చేలా చేయడం, తోపాటు ఉద్యోగ భద్రత కనీస వేతనం కూడా వచ్చేలా



చేస్తామన్నారు. మూడు సంవత్సరాలు అకారణంగా తీసేసినందుకు కనీస వేతనం వచ్చే విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో కల్సి, నేరడిగొండ మండలానికి చెందిన,సృజన శ్రీకాంత్,ఉత్తమ్, నీలేష్,కూడా పాల్గొన్నారు

# ఈ నెల 20వ తేదీ నుంచి

## జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**నిర్మల్,డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఈ నెల 20వ తేదీన నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు డీవైఎస్ఓ ఇంఛార్జి అధికారి నజీఖాన్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే యువ కళాకారులు జిల్లాకు చెందిన వారై 15- 29 ఏళ్లలోపు ఉండాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు బయోడేటాను యువజన సర్వీసుల కార్యాలయంలో లేదా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అందించాలన్నారు. టెన్త్ మెమో, ఆధార్ తోపాటు రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు.



# రేపు కడ్తాల్ లో

## అయ్యప్ప ఆరట్టు మహోత్సవం

**నిర్మల్,డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం కడ్తాల్ గ్రామ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఆరట్టు మహోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ గురుస్వామి నర్సారెడ్డి శనివారం తెలిపారు. ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించిన అనంతరం సోన్ సమీపంలోని గోదావరి నదిలో మంగళస్నానం, పుష్పాభిషేకం, మంగళహారతి, మంత్ర పుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారని, మధ్యాహ్నం గురుస్వాములచే భజనలు, అన్నదాన కార్యక్రమం ఉంటాయని తెలిపారు.



# ప్రైవేటు పాఠశాల బస్సుకు తప్పిన ప్రమాదం



**నిర్మల్ ,డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన బస్సు శనివారం సోన్ మండలం మాదాపూర్, పాక్ పట్ల గ్రామాలకు వెళ్ళింది. విద్యార్థులను ఎక్కించుకొని తిరుగు ప్రయాణమైంది. కడ్తాల్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై బస్సు ప్రయాణిస్తున్న సమయంలో పక్కనుండి వెళ్తున్న లారీ టైరు పేలి బస్సుకు తగలడంవలన . బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# రేపటినుండి దేవరకోట ఆలయంలో

## ధనుర్మాస ఉత్సవాలు

**నిర్మల్ ,డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

రేపటి నుండి జనవరి 14 వరకు దేవరకోట ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జరపనున్నట్లు ఆలయ ఛైర్మన్ శ్రీధర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీ నుండి జనవరి 14 వరకు దేవరకోట ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 6:30 గంటలకు భక్తులు ఆలయానికి చేరుకుని తిరుప్పావై ప్రవచనాలు వినాలని కోరారు. వచ్చే శనివారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని తెలిపారు.



# వైభవంగా

## లక్ష్మి వెంకటేశ్వర స్వామి పల్లకీసేవ

**నిర్మల్ ,డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతనమైన శ్రీ దేవరకోట లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పల్లకీ సేవ వైభవంగా జరిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ప్రతిష్టించి మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమోగింది. పల్లకీ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శ్రీధర్, ఇంఛార్జి ఈవో రవి కిషన్, ధర్మకర్తలుపాల్గొన్నారు.



సూర్య
ఆదివారం,17 డిసెంబర్ 2023

## నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,డిసెంబర్ 16,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ఫైజాన్ అహ్మద్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా 2021 బ్యాచ్‌కు చెందిన ఆయన రాజస్థాన్‌లోని కోట ప్రాంతానికి చెందినవారు. అక్కడే టెక్నికల్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఇదివరకు శిక్షణలో భాగంగా సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బెల్లంపల్లి విద్యార్థినీలు ఎంపిక



**బెల్లంపల్లి డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణంలోని యువ సంఘటన ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పి.టి .జ్యోతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. మంచిర్యాలలో జరిగిన 4జిల్లాల జోనల్ స్థాయి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్బాల్ టోర్నమెంట్లో విద్యార్థినీలు ప్రతిభ కనబరిచారన్నారు. వీర ఈనెల 17,18,19 తేదీలలో వనపర్తి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని ఆరోగ్యంతో పాటు ఉత్సాహాన్ని కలిగిస్తుందని వారు అన్నారు.

## ఏ.ఐ.సీ.సీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను కలిసిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి డిసెంబర్ 16 సూర్యా మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఏఐసీసీ. అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించిన తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. అధ్యక్షులు నియోజకవర్గ అభివృద్ధికి తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ బెల్లంపల్లి అభివృద్ధికి తోడ్పడతానని వారు అన్నారు.



# ఏకాగ్రత, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలలో నిలువాలి

## జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్








**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థినీ, విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాలలో నిలవాలని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఒక కార్యచరణ రూపొందించుకుని ఆ ప్రకారంగా పాఠ్యాంశాలను అభ్యసించాలని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని కలలు కన్న మార్గంలో ముందుకు సాగే అంశాలపై పలు మార్గదర్శకాలు చేసి అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి మండలంలో గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల (బి.ఎ.)-బెల్లంపల్లి, భీమిని మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-భీమిని, భీమారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-భీమారం, చెన్నూర్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల-చెన్నూర్, దండేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-దండేపల్లి, హాజీపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- సబ్బెపల్లి, జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-జైపూర్, జన్నారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) - జన్నారం, కన్నెపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-జనకాపూర్, కాసిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-కాసిపేట, కోటపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-పార్పల్లి, లక్షెట్టిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)-లక్షెట్టిపేట, మందమర్రి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) - మందమర్రి, మంచిర్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)- మంచిర్యాల, నస్పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- తీగల్ పహాడ్, నెన్నెల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మైలారం, తాండూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-తాండూర్, వేమనపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- నీల్వాయిలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. అనిల్రావు, తహసిల్దార్ విశ్వంబర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాస్, మండల విద్యాధికారి కె.రాధాకృష్ణమూర్తి, ఎస్.ఐ. రాజవర్ధన్, వెటర్నరీ డాక్టర్ రాకేష్ శర్మ, ఏ.ఈ. ఎన్.రవి, మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా “విజయ్ దివాస్” కార్యక్రమం

**భైంసా,డిసెంబర్ 16 సూర్యా మేజర్ న్యూస్**

మండలంలోని మహాగాం గ్రామంలోని ఆచార్య ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం త్రివర్ణ పతాకాలతో, ఆర్మీ సైనికుల వేషధారణతో “విజయ్ దివస్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ 1971 వ సంవత్సరంలో భారత సైనికులు పాకిస్తాన్ ఉగ్రవాదులను తరిమికొట్టి మన దేశ ఖ్యాతిని నిలబెట్టారని అన్నారు. అంతేకాకుండా దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి దేశా రక్షణకై తమ సర్వస్వాన్ని అర్పిస్తున్న యోధులు మన దేశ సైనికులు అని కొనియాడారు. అనంతరం యుద్ధంలో అమరులైన దేశ సైనికులకు నివాళులు అర్పించారు.



సూర్య

ఆదివారం, 17 డిసెంబర్ 2023

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్









**ఆదిలాబాద్ డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్,**

ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. 2023 సంవత్సరంలో 47 కేసులకు గాను 17 కేసులు పెండింగ్ ట్రయల్ లో 25 కేసులు విచారణలో ఉన్నాయని, 5 కేసులు పూర్తీ అయినవని తెలిపారు. ఇప్పటి వరకు 24 లక్షల 12 వేల 500 రూపాయలు ఉపశమనం క్రింద బాధితులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. కేసుల పరిష్కారానికి, బాధితులకు పరిహారం అందేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న న్యాయసేవలు, పరిహారం పై నివేదికను అందజేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాధితులకు నష్ట పరిహారం చెల్లింపులు తదితర అంశాల పై వివరంగా సమీక్షించారు. అనంతరం మత్తు పదార్థాల నియంత్రణకై జిల్లా స్థాయి అధికారుల ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గంజాయి సాగుచేసే రైతులకు రైతు బంధు, ఇతర ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని అన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి సాగు, రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తూ, ప్రభుత్వ పథకాలైన రైతుబంధు లాంటివి రాకుండా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలలో ప్రత్యేకంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసైన యువత, ఇతరులకు డిఅడిక్షన్ సెంటర్ ద్వారా నయం చేసే అవకాశం ఉన్నందున వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి స్మగ్లర్ల పై పిడి యాక్ట్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గంజాయి విక్రయదారులను, పండించే వారిని నియంత్రిస్తున్నట్లు తెలియజేశారు. గత సంవత్సరం 27 కేసులలో, 64 వ్యక్తులపై గంజాయి కేసులను నమోదు చేసినట్లు వారి వద్ద నుండి దాదాపు 291 కిలోల, రూ 67,64,793/- విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే గంజాయి నిర్మూలనపై విజయాన్ని సాధించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి పై ఎటువంటి సమాచారానైనా జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. గంజాయి అలవాటు ఉన్న వ్యక్తులకు మొదట కౌన్సిలింగ్ ద్వారా నియంత్రణ చేపడుతున్నట్టు, విధిగా మారనప్పుడు కేసులను సైతం నమోదు చేస్తున్నట్లు తెలియజేశారు. గంజాయి అలవాటుపడ్డ వ్యక్తుల తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ అందిస్తున్నట్లు తెలియజేశారు. గత ఆరు నెలలలో జిల్లా వ్యాప్తంగా గంజాయి పండిస్తున్న 38 వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని వీరిపై 20 కేసులను నమోదు చేస్తూ 133 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు, 275 గంజాయి మొక్కలను సైతం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువత మత్తు పదార్థాల బారిన పడకుండా నియంత్రించడం, మత్తు పదార్థాలైన గంజాయి జిల్లాలో పండించకుండా చేయవలసిన కార్యచరణను రూపొందించడం అని అన్నారు. అనంతరం గంజాయి రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్సి కమిషన్ సభ్యురాలు నీలాదేవి, ఆదిలాబాద్, ఉట్నూర్ ఆర్డీఓ లు స్రవంతి, జీవాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు సునీత, రాథోడ్ రమేష్, శంకర్, డిఎస్పీ ఉమేందర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలి



## -అర్డిఓకు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి వినతి

**ఆదిలాబాద్ డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్ ,**

ఆదిలాబాద్ జిల్లాలోని జైనాథ్,బేల మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేక స్థానికంగా మండలం లో ఉన్న ప్రజలు యువత, విద్యార్థులు వివిధ అవసరాల నిమిత్తం అనేక ఇబ్బందులు పడుతున్నారని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి తెలిపారు. ఆయా మండలాల్లో ఆధార్ కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ఆర్డిఓ స్రవంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైనథ్,బేలా మండలాల నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రావాలంటే ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అందుకు జైనాథ్,బేలా మండల కేంద్రాల్లో శాశ్వత ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని కోరుతున్నామని వివరించారు.ముఖ్యంగా ప్రస్తుతం గ్యాస్ కనెక్షన్స్ కు ఈకే వైసీ అప్డేట్ కోసం అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బోథ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ పోతారెడ్డి,యువజన కాంగ్రెస్ బేల మండల వైస్ ప్రెసిడెంట్ విపిన్ టక్రే తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు బండి ప్రభాకర్ .

**బెల్లంపల్లి డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్**



హైదరాబాదులోని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాసంలో బెల్లంపల్లి మున్సిపల్ ఫోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్. కలిసి బెల్లంపల్లి అభివృద్ధి పనుల కొరకై చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించడం జరిగింద. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య యువజన నాయకుడు వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

# సీఐటీయు మీద ఉన్న అభిమానాన్ని ఓటుతో చాటుతాం

**మందమర్రి టౌన్, డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

మనసులోని అభిమానాన్ని ఓటుతో చాటుతామంటూ సీఐటీయు యూనియన్ లో చేరుతున్న కార్మికులు పలుకుతున్నారు. శనివారం మందమర్రి లోని కేకే 5 గనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిట్ సెక్రటరీ సంకె. వెంకటేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల మనసులో ఉన్న సిఐటియుకు చేరికలతో గెలుపులో భాగస్వామ్యం అవుతున్న కార్మికులకు విప్లవ జేజేలతో స్వాగతం పలికారు. ఇన్ని రోజులుగా అనుభవించిన ఒత్తిడిని కాదంటూ సిఐటియు వైపు అన్ని ఏరియాలలో కార్మికులు అడుగులేస్తున్నారని ఇదే స్ఫూర్తితో అన్ని ఏరియాలలో ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. సిఐటియుగా గెలిస్తే చెప్పిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఇప్పుడున్న క్వార్టర్ అలాట్మెంట్ వ్యవస్థను పూర్తిగా మార్చి పారదర్శకంగా ఇప్పిస్తామని, రక్షణ సమావేశాలలో అనుభవజ్ఞులకే ప్రాధాన్యత ఇస్తాం తప్ప యూనియన్ కార్యకర్తలకు కాదని తెలిపారు. సిఐటియు గెలిస్తే అధికారులు ఎవరు పనివారు నిరభ్యంతరంగా పనిచేసుకోవచ్చని మా పైరవీలకు మీపై ఒత్తిడి తేమని కార్మికులతో పాటు తప్పకుండా కలిసి పని చేస్తామని తెలిపారు. ముఖ్యంగా అధికారుల ఒత్తిడి వలన సూపర్వైజర్లు, కిందిస్థాయి కార్మికులపై ఒత్తిడి పెరుగుతుందని దీనిని తగ్గించేలా



సూపర్వైజర్లు, ట్రేడ్స్ మెన్స్ సమస్యలను యాజమాన్యం దృష్టికి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో లేవనెత్తి పరిష్కరిస్తామని అన్నారు. కోల్ ఇండియా క్యాడర్ స్కీమును చార్జ్ ఆలవెన్స్ ను కోల్ ఇండియా మాదిరి ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఏవైనా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించేవేనని వాటి అనుబంధ ప్రభుత్వాలు ఎప్పుడు కార్మికులకు అనుకూలంగా పనిచేయవని కార్మికులు గమనించాలని, నేడు ఏ ప్రభుత్వము ఉంటే ఆ ప్రభుత్వ అనుబంధ సంఘాలలోకి కొందరు అవకాశవాదులు వెళు తున్నారని సిఐటియుకు మాత్రమే నిజాయితీగా పనిచేసే కార్మికులు చేరుతున్న తీరును అందరూ గమనించాలని తెలిపారు. స్వచ్ఛందంగా సిఐటియు చేస్తున్న పోరాటాలను గమనించి ఆ పోరాటాలకు థామస్ భాగస్వామ్యం అవుతామని మైనింగ్ స్టాఫ్ నుండి చంద్రశేఖర్ బండారి తిరుపతి ఫోర్ మెన్లు సిద్ధాంత్, కుమార్, వంశీ కృష్ణ, రాజు, సాయి శివ, విద్య సాగర్, రాంబాబు లను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వారికి ఆహ్వానం పలికారు. అనంతరం జిఎం కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గెలిచిన సంఘాల నాయకులు అందరూ కార్యాలయ క్లారికల్ సిబ్బందికి చెందిన వారేనని అయినప్పటికీ వారి పెండింగ్ సమస్యలు పట్టించుకోవడంలేదని తెలిపారు. కూర్చోవడానికి సరైన కుర్చీలు కూడా కొన్ని కొన్ని కార్యాలయలలో ఉండడం లేదని అన్ని జిఎం కార్యలయాలలో రిఫ్రెష్ మెంట్ హాల్స్, అత్యాధునికమైన క్యాంటీన్ సదుపాయం అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అనంతరం జిఎం కార్యలయం నుండి బి.సందీప్ జూనియర్ అసిస్టెంట్ ను కండువాతో ఎస్సిఈయు - సీఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దూలం శ్రీనివాస్, వివిధ గనుల పిట్ సెక్రటరీలు ఆరిఫ్, నాగవెల్లి శ్రీధర్, రాజ్ కుమార్, పిట్ కమిటీ సభ్యులు ఆదర్శ్, జెల్ల శ్రావణ్, కొడిమల్ల శ్రీనివాస్, చైతన్య రెడ్డి, కల్వల శ్రీనివాస్, దొండ నవీన్, ఘని కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై

# భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర



### -మినిస్ట్రీ ఆఫ్ కెమెకల్స్ & ఫెర్టిలైజర్స్ జాయింట్ సెక్రటరీ మనోజ్ శత్తి

**మంచిర్యాల,డిసెంబర్ 16,సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వంచే అమలు చేయబడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని మినిస్ట్రీ ఆఫ్ కెమెకల్స్ & ఫెర్టిలైజర్స్ జాయింట్ సెక్రటరీ మనోజ్ శత్తి అన్నారు. శనివారం జిల్లాలో సంకల్ప్ యాత్ర ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ కెమెకల్స్ %ฉ% ఫెర్టిలైజర్స్ జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ భారత్ వికసిత్ సంకల్ప్ యాత్రలో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం, హాజీపూర్ మండలం వేంపల్లి, భీమారం మండలం పోలంపల్లి, మందమర్రి మండలం బొక్కలగుట్టలలో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇదే తరహాలో జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇప్పటి వరకు లబ్ది పొందని అర్హులైన వారికి తమ వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, తెలిపారు. ఆయుష్మాన్ భారత్, గరీభ్ కళ్యాణ్, అన్నయోజన, ధీన్దయాళ్ అంత్యోదయ యోజన, నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, విశ్వకర్మ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు, జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన ఇతరత్రా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జనవరి 26, 2024వ తేదీ వరకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై ప్రదర్శన అందించడం జరిగిందని, వైద్య శిబిరం నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులపై చికిత్స అందించడంతో పాటు నూతన గ్యాస్ కనెక్షన్లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, కృషి విజ్ఞాన్ కేంద్ర సమన్వయకర్త, జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా స్థాయి జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో నేడు అనగా ఆదివారం జిల్లా స్థాయి జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్టు నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలిబిన్ హైమద్, జిల్లా సెక్రెటరీ బి తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికకు వచ్చేవారు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు



కళాశాలలో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. పాల్గొనేవారు కోచులు హరీష్, ఏడుకొండలు, అర్చనకుమారికి రిపోర్టు చేయాలని, మరిన్ని వివరాలకు 9949300668 నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.

CLASSIFIED
NAME KAREDLA SREENIVAS
R/O H.NO.10117/2,Ramnager,
CCC,Naspur,Dist: Mancherial,
KAREDLA SREENIVAS &
KAREDLA SRINIVAS
both nemes are mine

# ఐఎన్టియుసిని భారీ మెజార్టీతో గెలిపించండి

## -ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

డిసెంబర్ డిసెంబర్ 27న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్టియుసిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ పిలుపునిచ్చారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్కే ఓసిపై శనివారం ఆర్కెపి ఏరియా ఉపాధ్యక్షుడు తేజావత్ రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశంలో ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ సింగరేణిని కాపాడుకోవాలంటే, సింగరేణి కార్మికుల భవిష్యత్తు కాపాడుకోవాలంటే ఈ ఎన్నికల్లో ఐఎన్టియుసి గెలుపు అనివార్యమని అన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచిన టీబీజీకేఎస్, ఏఐటియుసి సంఘాలు ఒక్కటై దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకుంటున్నట్లుగా కార్మికుల రక్తాన్ని జలగాల్లా పీలుస్తున్నారని, 2017 వ సంవత్సరంలో జాతీయ నాయకుల దిశానిర్దేశం మేరకు ప్రతిపక్ష సంఘాల ఓట్లు చిలకూడదనే నిర్ణయంతో కార్మికులకు మేలు జరుగుతుందని ఆకాంక్షతో అప్పుడు ఏఐటియుసికి ఐఎన్టీయూసీ మద్దతు ప్రకటించిన సంగతిని గుర్తు చేశారు. కానీ వారు మాత్రం టీబీజీకేఎస్ కు వంతపాడుతూ కార్మికులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎర్రజెండా ఏలిసిపోయి గులాబీ జెండాగా మారిపోయిందని, కేవలం ధనార్జనే లక్ష్యం తప్ప వేరే ఆలోచన వీరికి లేదని కార్మికుల సంక్షేమం పట్టని ఇటువంటి సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ నేతృత్వంలో ఐఎన్టీయూసీ ఎల్లప్పుడు కార్మికుల మధ్యనే ఉంటూ కార్మికుల పక్షాన ఉంటుందని ఎన్నోసార్లు నిరూపించారని, అందుకు ఉదాహరణగా వేజ్ బోర్డు ఏరియర్స్ ఇప్పించడం, లాభాల వాటా దసరా అడ్వాన్స్



పిఎల్ఆర్ బోనస్ లు ఇప్పించడం, కరోనా సమయంలో కరోనా కిట్లు వార్డులు మందులు స్పెషల్ లీవులు ఇప్పించడం, ఆదివాసి అభ్యర్థులకు సింగరేణి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేయడం, క్లర్క్ స్టాఫ్ ను అవుట్సోర్సింగ్ చేసే ప్రయత్నాలను అడ్డుకోవడం ఇలా ఎన్నో సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారని వారికి కార్మికుల మద్దతు అవసరమని ఈ ఎన్నికల్లో ఐఎన్టీయూసీని గెలిపిస్తే కొత్త బావులు, నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు, మహిళలను అండర్ గ్రౌండ్ లో దింపకుండా సర్ఫేస్ లోనే ఉద్యోగం కల్పించడం, సొంతింటి కల సాకారం చేయడంలో భాగంగా 250 గజాల ఇంటి స్థలం తో పాటు 20 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను స్థాపించడం తదితర ఆరు గ్యారెంటీ లతో మీ ముందుకు వస్తున్నామని, నవంబర్ 30వ తారీఖున జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారంలోకి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అదే స్ఫూర్తిని సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టియుసి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా దాదాపు 50 మంది కార్మికులు ఐఎన్టియుసి లో చేరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ జాయింట్ జనరల్ సెక్రెటరీ మిట్ట సూర్యనారాయణ, ఏరియా కార్యదర్శులు భక్తుల వేణు, బిక్షపతి, ఫిట్ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు రాములు, చక్రపాణి, ప్రభాకర్, శంకర్, రాజ్ కుమార్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పాటు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి..సీఐ మహేందర్ రెడ్డి





**మందమర్రి టౌన్, డిసెంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవడంతో అలసత్వం తొలగి మానసికంగా ఉల్లాసంగా శారీరకంగా కూడా ఆరోగ్యకరంగా ఉంటారని సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మందమర్రి సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి మహేందర్ రెడ్డి మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో వారాంతపు పరేడ్ నిర్వహించి, పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును సీఐ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రామగుండం సిపి రెమా రాజేశ్వరి, మంచిర్యాల్ డిసిపి సుధీర్ రామ్ నాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం వాలీబాల్ కోర్టును ప్రారంభించి పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అందరూ వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి ఉండి, సమాజంలో ఎలాంటి అసాంఘిక చర్యలను నివారిస్తు, సిబ్బంది ధైర్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీసు సిబ్బంది అందరూ విధిగా రోజులో ఏదో ఒక సమయంలో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై పి చంద్రకుమార్, రామకృష్ణాపూర్ అదనపు ఎస్సై తానాజి, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుబీర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన బైంసా ఏఎస్పీ




**కుబీర్ ,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం బైంసా ఏఎస్పీ సుభాష్ క్రాంతి లాల్ పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అంతే కాకుండా నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

## ఆర్జేయుకేటి అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రధానం

**బాసర,డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్,**

బాసర మండల కేంద్రంలోని ఆర్జేయుకేటీలో బయోసైన్స్ విభాగానికి అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ శీలం రామారావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం శనివారం రోజున డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన అధ్యాపకుడిని ఆర్జేయుకేటి వైస్ ఛాన్సలర్ వెంకటరమణ మరియు ఆచార్య సతీష్ కుమార్,అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



## ప్రమాదం జరిగితేనే... స్పందిస్తారా..?

### -ప్రమాద భరితంగా విద్యుత్ స్తంభం

**ముధోల్:డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్**

చేతులు కాలినాక ఆకులు పట్టుకుంటే ఏం ప్రయోజనం అనే నానుడిగా విద్యుత్ శాఖ అధికారులకు పని తీరుపై అ చ్చుగుద్దినట్టు వర్తిస్తుంది. వివ రా ల్లోకి వెళ్తే మండల కేంద్రమైన ముధోల్ లోని వ్యవసాయ పరి శోధన స్థానంలో విద్యుత్ స్తం భం పూర్తిగా ఇనుప కడ్డీ లు బయటకి వెళ్లి ఏప్పుడు కూలి పో తుందోనన్నట్లుగా ప్రమాద భరితంగా ఉంది. దీం తో వ్యవ సాయ పరిశోధన స్థానంలో ప్రతి రోజు కూలీలు పనులకు వస్తుం టారు. కొన్ని సంవత్సరాల క్రితం నుండి ఉన్నటు వంటి పురాతన విద్యుత్ ఎప్పుడు పడిపోతుం దన్న భయం తో కూలీలు జంకు తున్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పం దించి మరమ్మత్తులు చేపట్టి నూతన స్తంభాన్ని బిగించాలని పలువు రు కోరుతున్నారు.



## పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి..డీఈఓ ప్రణిత

**ఆదిలాబాద్ డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్,**

ఉపాధ్యాయులు పది లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని విద్యాశాఖ జిల్లా అధికారి, ప్రణిత సూచించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల నిర్వహించిన పిటిఎం.సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రణీత గారు, ప్రధానోపాధ్యాయులు పిల్లి కిషన్ మరియు సెక్టరాల్ అధికారి సుజాత ఖాన్ పాల్గొన్నారు తొలిమెట్టు,తోపాటు విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు,రోజు ఉదయం,సాయంత్రం పూట నిర్వహించే ప్రత్యేక తరగతులు మాసంతపు పరీక్షల గురించి చెబుతూ పోషకులు ఇంటిదగ్గర తమ పిల్లల గురించి తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు గురించి వివరించారు. గత సంవత్సరం మాదిరిగానే పదవ తరగతి 100% ఫలితాలొచ్చే విధంగా పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.



# జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలకు

## ముఖ్య అతిథిగా జిల్లా పాలనాదికారి

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్16,సూర్య మేజర్ న్యూస్**



జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు ఎం సీ లింగన్న ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా పాలనాదికారి ఆశిష్ సంగ్వాన్ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి విశ్రాంత ఉద్యోగులకు పెన్షనర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఏడాది డిసెంబర్ 17 న పెన్షనర్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటారని ఒకరోజు ముందే మన జిల్లాలో



ఈ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు . 1982 లో డిసెంబర్ 17 న పదవీ విరమణ పొందిన అధికారులు, పెన్షనర్ లకు గౌరవ, మర్యాదలకు హామీ ఇస్తూ సుప్రీం కోర్టు కీలకమైన తీర్పుని వెలువరించిందని ఈ తీర్పు ద్వారా సమాజానికి గౌరవం తీసుకురావడానికి సంవత్సరాలుగా పోరాడిన స్వర్గీయ డి.ఎస్. స్వరూప్ నకరా ను కృతజ్ఞత తో స్మరించుకోవడానికి పెన్షనర్స్ డే ను జరుపుకుంటున్నామన్నారు. ఫిబ్రవరి నెల ఆఖరు లోపు పెన్షనర్ లు లైఫ్ సర్టిఫికెట్ లను సమర్పించాలని, నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.అనంతరం పలువురిని సత్కరించారు.డిపిఆర్ఓ. తిరుమల, రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను మా ఊళ్లోనే కొనసాగించాలి

### గ్రామస్తులు,పోషకుల తీర్మానం

**ముధోల్:16డిసెంబర్:సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని చించాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వెంటనే తెరిచి పేద విద్యార్థులకు విద్య అందించాలని శనివారం పోషకులు,గ్రామస్తులు తీర్మాణం చేశారు.పాఠశాలలో నిర్వహించిన పోషకులసమావేశంలో తీర్మానం చేశారు.పేదవిద్యార్థులకు న్యాయం జరగాలంటే ఉన్నతాధికారులు వెంటనే చించాల లో మూసి ఉన్న పాఠశాల తెరిచి,వర్క్ అడ్జెస్ట్ కింద ఇతర పాఠశాలకు పంపిన ఉపాధ్యాయులను తిరిగి చించాల పాఠశాలకు పంపాలని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కె.రాజిరెడ్డి,పాఠశాల విద్య కమిటీ చైర్మన్ శంకర్, పోషకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విట్టోలిలో పశువైద్య శిబిరం

**ముధోల్:16డిసెంబర్ మేజర్ న్యూస్**



మండలంలోని విట్టోలి గ్రామంలో సి ఆర్డి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్యా ధికారి రాజేశ్వర్ పశువులకు వైద్య శి బిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 71 గేదెలు ,69 ఆవులు లకు ఎఫ్ఎండి, అజెండా బెల్, డి వార్నింగ్ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా పశువులకు వచ్చే వ్యాధుల గురించి రైతులకు అవగా హన కల్పించారు. రైతులకు పశువు లకు సంబంధించిన మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర శివ,గణేష్ ,సిఆర్డి ప్రతినిధి రాథోడ్ గణపతి, సిఆర్డి సంస్థ, రిటైన్స్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# విద్యాభివృద్ధికి తల్లిదండ్రు సహకారం ఎంతో అవసరం




**..వివిధ అధికారులతో ఉన్నత చదువుల పై/వివిధ పోటీ పరీక్షలపై అవగాహన కెరీర్ గైడె గైడెన్స్**

**..ఆత్మీయంగా స్వాగతించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు.**

**మంచిర్యాల,16 డిసెంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య ఆదేశానుసారం కోటపల్లి మండలం పారుపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెం.ఎం గుండేటి యోగేశ్వర్ అధ్యక్షతన శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పలువురు విద్యాశాఖ , ఇతర పలువురు అధికారులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధించి గొప్పగా ఎదగడానికితల్లి దండ్రు సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి విద్యార్థులు స్వయంగా తయారుచేసిన పుష్ప గుచ్చాలు, పూలు అందించి స్వాగత నినాదాలతో, ఆత్మీయతను చాటుతూ, చప్పట్లతో ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు. సత్యనారాయణమూర్తి, రాజ్ కుమార్,ఉదయం ప్రార్థన సమయానికి. పాఠశాలను సందర్శించారు పాఠశాల నిర్వహణ తీరుపై సంతోషం వ్యక్తం చేశారు పాఠశాల పని తీరును అభినందించారు. ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థులకు మార్గ దర్శనం చేశారు.అందుకు తల్లిదండ్రుల సహకారం అందించాలని సూచించారుచేయాలనిసూచించారు.అనంతరం జిల్లా అదనపు పాలనాధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు మండలంలోని ఎంపీడీవో కే.భాస్కర్, ఎంఈఓ. తిరుపతి రెడ్డి,మెడికల్ ఆఫీసర్ డా .సత్యనారాయణ, డీ.ఈ భద్రినాథ్ ,అధికారులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడేదే చదువు.ఈ సమావేశంలో పాఠశాలకు సక్రమంగా వస్తున్నటువంటి ఎక్కువ హాజరు శాతాన్ని కలిగి ఉన్న విద్యార్థులకు, పరిసర గ్రామాల నుంచి కాలినడకన వస్తున్న విద్యార్థులకు, వివిధ రంగాలలో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వివిధ అధికారులకు యోగేశ్వర్ శాలువాలు పుష్పగుచ్చలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలు జీకే పై ప్రత్యేక క్విజ్ పోటీలు నిర్వహించారు.



## తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమం

**భైంసా,16డిసెంబర్ మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరోగ్య భారతి రాష్ట్ర సదస్యులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్య దేవత భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎవరైనా గుండెపోటుతో బాధపడుతున్నట్లయితే తక్షణమే సిపిఆర్ ద్వారా ఆ వ్యక్తిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చునని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండే ఆరోగ్య అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.అంతేగాకుండా అల్ప ఆయుష్మ మరణాలకు కారణాలైన గుండె మరియు మధుమేహం వంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే అసంక్రమిత వ్యాధులైన బిపి,షుగర్, ఊబకాయం వంటి జబ్బులు రాకుండా విద్యార్థి దశ నుండి జాగ్రత్త పడాలని అన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులు సిపిఆర్ శిక్షణను నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత,గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు అల్లకొండ నరేష్ గౌడ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్

**నిర్మల్ ,16 డిసెంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ గౌడ్ ను నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆత్మ బలిదానాలు చేసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఉద్యమకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని మరియు తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేయాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ విషయం పట్ల మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన అన్నారు.

